

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా. 6:20 (బుధవారం)

సెహరీ

ఉ. 5:05 (గురువారం)



2

అత్యంత పారదర్శకంగా

# రీసర్వే పనులు

**కార్యకలాపాల్లో పురోగతిపై నిరంతర పర్యవేక్షణ : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 5 మార్చి 2025 పేజీలు 8




# ప్రమాదపుటంచున ప్రయాణం

**జగ్గయ్యపేట మార్చి 4 మేజర్ న్యూస్ :** ముక్త్యాల గ్రామంలో ఎన్టీఆర్ జిల్లా గుంటూరు జిల్లాకు మధ్యలో కృష్ణానది ప్రవహిస్తుందన్న విషయం అందరికీ తెలిసినదే. గుంటూరు జిల్లా మాదిపాడు నుండి ఇటు ఎన్టీఆర్ జిల్లాలో జగ్గయ్యపేట రావడానికి,పోవడానికి పడవ ప్రయాణం తప్ప మరే మార్గం లేదన్న విషయం కూడా విదితమే. ఎలాంటి ఫిట్నెస్ సర్టిఫికెట్ లేని పడవ యాజమానులు ప్రజల ప్రయాణాల్ని గుర్తించి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతూ, నిత్యం రద్దీగా ఉండే పడవ ప్రయాణం ప్రయాణికులు చేయాల్సి వస్తుంది. అది ఆసరాగా తీసుకున్న పడవ యాజమాన్యం అధిక డబ్బులు వసూళ్లు చేస్తూ ప్రయాణికుల నడ్డి విరుస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రశ్నించిన ప్రయాణికునికి మేము రెవిన్యూ,పోలీసు వారికి నెల మామూళ్ళు చెల్లించాలని పడవ యాజమాన్యం సమాధానం చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు.మాకు రాజకీయ మిగతా 2లో...

- **పట్టించుకోని రెవిన్యూ అధికారులు**
- **అధికారులకు నెల మామూళ్ళు చెల్లిస్తున్నామన్న పడవ నిర్వహకులు**
- **తూతూమంత్రంగా అధికారుల పర్యవేక్షణ**
- **ప్రయాణికుల ప్రాణాలను ఫణంగా పెట్టిన అధికారులు**
- **ఫిట్నెస్ సర్టిఫికెట్ లేని పడవ ప్రయాణం**

ప్రపంచ స్థాయి పెట్టుబడులకు

# ఏపీని హబ్‌గా తీర్చిదిద్దనున్నాం



- **పోర్టుల అభివృద్ధిలో లాజిస్టిక్స్ రంగం చాలా కీలకమైనది..**
- **2030 నాటికి భారత మారిటైమ్ గేట్ వేగా ఏపీని మార్చేందుకు కృషి చేస్తున్నాం..**
- **మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడులకు హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. మిగతా 2లో...

## క్రీడలపై ఆసక్తి పెరగడం శుభ పరిణామం

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



దైనందిన జీవితంలో ప్రతి ఒక్క మహిళ క్రీడల పట్ల ఆసక్తి చూపడం సమాజంలో ఆరోగ్య అవగాహన పట్ల వస్తున్న మార్పునకు శుభ పరిణామమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా ఏపీ ఎన్జీవో రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో మంగళవారం జరిగిన క్రీడాంశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను ఉద్దేశించి



వివరాలు 7లో...

# జీవితంలో క్రీడలు భాగం కావాలి

- ♦ మహిళా ఉద్యోగులకు అండగా ఉంటాం... ♦ కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులు భద్రం
- ♦ మహిళా ఉద్యోగుల ఆటల పోటీలను ప్రారంభించిన మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి

## స్వర్ణ పంచాయతీ వెబ్ సైట్‌ను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం

2



**పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



## అత్యంత పారదర్శకంగా రీసర్వే పనులు

**వీరులపాడు, మార్చి 4, మేజర్ న్యూస్ :** భూ యజమానుల సమక్షంలో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, జవాబు దారీతనంతో రీసర్వే పనులు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ వీరులపాడు మండలం, గోకరాజు పల్లిలో రీసర్వే పనులను పరిశీలించారు. గ్రామంలో రీసర్వే ప్రగతి రికార్డు లను పరిశీలించి.. లక్ష్యాల మేరకు కార్యకలాపాలు పూర్తిచేయాలని ఆదేశిం చారు. గ్రామ పరిధిలోని భూ వివరాలను పరిశీలించి.. మ్యాప్‌లను, గ్రౌండ్ ట్రూతింగ్‌ను పరిశీలించారు. గ్రామంలో 686 ఎకరాలు, 99 సర్వే నంబర్లకు సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ దాదాపు పూర్తయినట్లు సర్వేయర్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎలాంటి తప్పు లు లేకుండా రీసర్వే ప్రక్రియను పక్కాగా, పకడ్బందీగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని.. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గని ర్దేశనం చేస్తూ పనులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏవైనా సందే హాలు ఉంటే నివృత్తి చేస్తూ సర్వే ప్రయోజనాలను వివరిస్తున్నట్లు పేర్కొ న్నారు. దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకు సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని.. భూ రికార్డుల స్వచ్ఛీకరణతో గ్రామాలు భూ వివాద రహిత గ్రామాలుగా కొత్త వెలుగులు నింపుకుంటాయన్నారు. క్షేత్రస్థాయి తనిఖీల్లో కలెక్టర్ వెంట నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే, భూ రికార్డులు) టి.త్రివిక్రమరావు, సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

## స్వర్ణ పంచాయతీ వెబ్ సైట్‌ను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం. కె.పవన్ కల్యాణ్



**గన్నవరం, మార్చి 4, మేజర్ న్యూస్ :** ఈ నెల 7వ తేదీ శుక్రవారం గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్ లో స్వర్ణ పంచాయితీ వెబ్ సైట్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లాంఛనంగా ప్రారంభించనున్నారన్నారు. కార్యక్రమానికి చేపట్టవలసిన ఏర్పాట్లను మంగళవారం ఉదయం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, డైరక్టర్ యం.కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్. గంగాధర రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగ ణాన్ని, గ్రౌండ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ ఈనెల 7వ తేదీ శుక్రవారం రాష్ట్రస్థాయిలో నిర్వహించే స్వర్ణ పంచాయతీ వెబ్ సైట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సుమారు ఐదు వేలకు పైగా ప్రజలు హాజరుకానున్నారన్నారు. శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేసి సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్, ఉపాధి హామీ, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖలు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన రహదారులు, గోకులాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పొడి తడి చెత్త, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు, ఇ – వేస్ట్,స్వచ్ఛ చర్లపల్లి కార్యక్రమాల ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. దయాస్పై ప్రోటోకా ల్ ప్రకారం సిట్టింగ్ అరేంజ్మెంట్స్ ఉండాలని, బ్యాక్ డ్రాప్ ను పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర కార్యాలయం ను సంప్రదించి సిద్ధం చేసుకోవాలన్నారు. పటిష్టమైన బ్యారి గేడింగ్ ఏర్పాటు చేయాలని, డిప్యూటీ సీఎం, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు తాత్కాలిక బస కు గ్రీన్ రూమ్ ఏర్పాటు ఉండాలన్నారు. కళాశాల ప్రాంగణం, మైదానంలో జంగిల్ క్లియరెన్స్ చేసి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వెబ్ సైట్ ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని సాంకేతిక పరికరాలు సిద్ధం చేసుకో వాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు మాట్లాడుతూ కార్యక్రమానికి పటిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిప్యూటీ సీఎం కాన్వాయ్ కి ఇబ్బంది లేకుండా బ్యారి కేడింగ్ చేయాలన్నారు. పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేసేలా ఆదేశించామని జిల్లా ఎస్పీ అన్నారు. ఏర్పాట్ల పరిశీలనలో జడ్పీ సీఈవో కె.కన్నమ్మ నాయుడు, గుడివాడ ఆర్డిఓ జి. బాలసుబ్రమణ్యం, డిపిఒ జే. అరుణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్వి శివప్రసాద్ యాదవ్, తహసిల్దార్ శివయ్య ఉన్నారు.

# ప్రమాదపుటంచున పడవ ప్రయాణం

(మొదటిపేజీ తరువాయి)

అందదండాలు ఉన్నాయి అని కూడా బెదిరిస్తున్నారన్నారు.ప్రయాణికులు ప్రయాణించే పడవలో ద్విచక్ర వాహనాలు రవాణా చేయకూడదు అనే విష యం నిబంధనలో ఉన్న ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి రాజకీయ నా యకులు అండదండలతో పడవ యాజమాన్యంరాజ్యమేలుతున్నారని ప్రయా ణికులు ఆరోపణలు చేస్తున్నారు. కనీసం ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా, లైఫ్ జాకెట్లు, ఒక ట్రిప్ కి ఇద్దరూ గజ ఈతగాళ్లు కూడా లేకుండా ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పడవ యాజమాన్యానికి అటు రెవెన్యూ వారు ఇటు పోలీసు వారు వత్తాసు పలకటం ఏంటి అని ఆశ్చర్యమేస్తుందని ప్రయాణి కులు వాపోతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కంటే కూడా ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే అందరికీ మంచిదని ప్రయాణికులు తెలుపుతున్నారు. ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్న పడవ యాజమాన్యంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా ప్రయాణి కులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలని ఎంపిడిఓ, ఎంఆర్ఓ తగు సూచనలు చేసినప్పటికీ పడవ యాజమాన్యం వారు మా దగ్గర ముడు పులు తీసుకుంటూ మాకు హెచ్చరికలు జారీ చేస్తున్నారని విమర్శలు చేస్తున్నా రని ప్రయాణికులు చెప్పుకుంటున్నారు. ప్రయాణికుల ప్రాణాలు అంటే ఏ అధికారికి లెక్కలేదని వారికి కావాల్సింది నెలవారు మామూలేనని ప్రయాణి కులు విమర్శిస్తున్నారు. ఏమాత్రం పడవ ప్రయాణంలో ప్రమాదం జరిగితే



శంభో శివ శంభో అంటూ ప్రయాణికులు ఆ శివుని తలుచుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. పడవ ప్రయాణం చేసే అంతవరకు ప్రాణం గుప్పెట్లో పెట్టు కొని ఆ శివుడే మమ్మల్ని కాపాడాలని ప్రార్ధనలు చేసుకుంటూ ప్రయాణం చేయాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. అటు రెవెన్యూ వారు ఇటు పోలీసు వారు పడవ యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రయాణికుల ఆరోపిస్తున్నారు. పడవ యజమానులు ఇచ్చే ముడుపులు మాను కొని ప్రజల సొమ్ము జీతాలుగా తీసుకునే ప్రభుత్వ అధికారులు పడవ ప్రయా ణం చేసే ప్రయాణికులను కాపాడవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ప్రపంచ స్థాయి పెట్టుబడులకు ఏపీని హబ్‌గా తీర్చిదిద్దనున్నాం

(మొదటిపేజీ తరువాయి)

మారిటైమ్ – లాజిస్టిక్స్ రంగాల్లో రాష్ట్రం యొక్క సామర్థ్యం మరింత మెరుగు పడేలా భాగస్వామ్య పక్షాలతో చర్చలు ఎంతో ఉపయోగకరమన్నారు.. నేడు విజయవాడలోని నోవా టెల్ హోటల్ లో మారిటైం, లాజిస్టిక్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ పై ఆంధ్ర ప్రదేశ్ స్టేక్ హోల్డర్ కన్సల్టేషన్ తో నిర్వహించిన సదస్సులో ప్రసంగించిన మంత్రి పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు, వివిధ సంస్థల అధిపతులు ఈ కార్యక్రమాల్లో తమ భావాలను పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు కార్యదర్శి యువరాజ్, ఏపీ మారిటైం బోర్డ్ సీఈవో ప్రవీణ్ ఆదిత్య, ఫిషరీస్ కమిషనర్ రామ్ శంకర్ నాయిక్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సీఈవో శేఖర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ కీలకమైనభాగస్వాముల సంప్రదింపుల సదస్సు ముగించే సందర్భంగా మీ అందరితో మాట్లాడటం నాకు ఎంతో గౌరవం, ఆనందం కలిగిస్తోందన్నారు.. నేడు ఈ సదస్సులో చర్చకు వచ్చిన అంశాలు, ఎంతో విలువైనవి... ఆంధ్రప్ర దేశ్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడులకు హబ్‌గా, మారిటైమ్ –లాజిస్టిక్స్ రంగా ల్లో రాష్ట్రం యొక్క నాయకత్వ స్థాయి పటిమ, సంకల్పానికి మరింత బలం చేకూర్చే విధంగా ఈ చర్చలు ఉన్నాయన్నారు. 2022 లో మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీగారికి జన్మదినం పురస్కరించుకుని 2022 సెప్టెంబర్ 17 నేషనల్ లాజిస్టిక్స్ పాలసీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2030 నాటికి లాజిస్టిక్స్ ఫెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (ఎల్పీఐ)లో భారత్ టాప్ 25 లో ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తోంది.. ఇందుకనుగుణంగా తాజాగా ప్రపంచ బ్యాంకు లాజిస్టి క్స్ ఫెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (ఎల్పీఐ) 2023 ప్రకారం భారత్ 38 వ స్థానానికి చేరుకోవడం సంతోషించదగ్గ అంశం.. ఈ నివేదిక ప్రకారం మన దేశంలో పోర్టులు "టర్న్ అరౌండ్ టైమ్ " 0.9 రోజులుగా గుర్తించింది.. ఇది అభివృద్ధి చెందిన దేశాలు అమెరికా, ఆస్ట్రేలియా, బెల్జియం, జర్మనీ, సింగపూర్, రష్యా, న్యూజిలాండ్ వంటి దేశాలతో పోలిస్తే చాలా మెరుగ్గా ఉంది. పోర్టుల అభివృ ద్ధిలో లాజిస్టిక్స్ రంగం చాలా కీలకమైనది.. ఏదైనా ఒక ఉత్పత్తిని మన దేశం నుంచి దిగుమతి, ఎగుమతులు చేసుకోవడానికి ప్రస్తుతం దాదాపుగా 14 శా తం మేర జీడీపీలో లాజిస్టిక్స్ కే ఖర్చయ్యే పరిస్థితి ఉంది.. 2030 నాటికి దీనిని సింగిల్ డిజిట్ కూ తీసుకురావాలనేది 2022 లాజిస్టిక్స్ పాలసీ లక్ష్యాల్లో ఒకటి.. అంటే 6 – 8 శాతం కూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించాలనే ఆలోచనతో భారత్ పనిచేస్తోంది. ఇక మన రాష్ట్రం విషయానికి వస్తే... 1053 కి.మీ సుదీర్ఘ సముద్రతీరంతో కూడిన అపారమైన వనరులను వినియోగించుకునే విధంగా మన విజనరీ లీడర్, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన మారిటైమ్ పాలసీ 2024 %-% 29 ను కూడా ప్రకటించింది.. ఈ పాలసీ ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మకంగా, ప్రపంచ స్థాయి పోర్టులతో, దృఢమైన మౌలిక సదుపాయాల కల్పనతో అద్వితీయ అభివృద్ధి దిశలో పయనించే విధంగా ఎంతోగానో తోడ్పాటునివ్వనుంది.

**ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ పాలసీ 2024 – 29 కీలకాంశాలు :**

2030 నాటికి భారత మారిటైమ్ గేట్ వేగా ఏపీని మార్చేందుకు వీలుగాఈ పాలసీ కార్యాచరణ రూపొందింది. ఈ పాలసీ ప్రకారం ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఆంధ్రప్రదేశ్ లో ఉండే విధంగా సామర్థ్యం పెంచుకోనుంది. 2047 నాటికి దేశంలోని పోర్టుల్లో నిర్వహిస్తున్న మొత్తం కార్గోలో 20 శాతం ఏపీలోనే నిర్వహించేలా కార్యాచరణ రూపొందించడం జరిగింది. నౌకల టర్న్ అరౌండ్ సమయాన్ని 15 గంటల కంటే తక్కువకు తీసుకురావాలని నిర్ణయం తీసుకుంది. పోర్టు సంబంధిత వ్యవహారాల్లో 5 వేల మంది నిపుణులను 2028 సంవత్సరం నాటికల్లా తయారు చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. రాష్ట్రంలో మారిటైమ్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయనుంది.. ఫిషింగ్ హార్బర్లు, పోర్ట్ ల అభివృద్ధి కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహించనుంది. లాజిస్టిక్స్ రంగంలో వివిధ రాష్ట్రాలు సాధించిన ప్రగతిపై వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆవిష్కరించిన 6వ లీడ్స్ (వివిధ రాష్ట్రాలలో లాజిస్టిక్స్ సులభం) లాజిస్టిక్స్ ఇండెక్స్ ఛార్ట్ 2024 ప్రకారం, ఆంధ్రప్రదేశ్, ఫాస్ట్ మూవర్స్ గా ఉంది.. ఇప్పటి వరకు ఎక్కువ భాగం లాజిస్టిక్స్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ ద్వారా జరుగుతుంది.. కానీ భవిష్యత్ లో దీనిని అధిగమించి పోర్ట్ ల ద్వారా, లాజిస్టిక్స్ ట్రాన్స్ పోర్టు చేయడంపై దృష్టి సారిస్తున్నాం.. రాబోయే రోజుల్లో గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ పోర్టుల అభివృద్ధి పోర్టుల సామర్థ్యాన్ని మరింత పెంచనున్నాం.. తీరప్రాంతం పర్యాటకంపై కూడా ప్రత్యేకంగా దృష్టిసారించనున్నాం.. ఇటీవల కాలంలో లాజిస్టిక్స్ రంగంలో భారత్ గణనీయమైన ప్రగతి సాధిస్తోంది. ఈ రోజు సదస్సులో జరిగిన ఈ చర్చలు ద్వారా ఈ రంగంలో ఉన్న విస్తారమైన అవకాశాలను,, ప్రభుత్వం, పరిశ్రమలు, పెట్టుబడిదారులు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడం జరిగింది.. మనందరి ఫలప్రదమైన చర్చల నుండి వచ్చిన విలువైన సూచనలకు, నూతన ఆలోచనలకు, నిర్మాణాత్మక అభిప్రాయాలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం... తన యొక్క కనెక్టివిటీని మెరుగుపరచుకోవడం, సప్లై చైన్ లను బలపర్చడం,, సుస్థిరమైన మౌలిక సదుపాయాలను ప్రోత్సహించడంపై ఒక నిర్దిష్టమైన అభిప్రాయంతో ఉంది. మారిటైమ్, లాజిస్టిక్స్ రంగం ఆర్థికాభివృద్ధిని ప్రేరేపించడంలో, వాణిజ్యాన్ని పెంచడంలో,, పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించడాన్ని మనం ఇప్పటికే గుర్తించాము. మా ప్రభుత్వ విధానాలు గతంలో ఉన్న నియంత్రణ ప్రక్రియలను సులభతరం చేయడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను మెరుగుపర్చడం, ప్రైవేట్ రంగం సహకారానికి సరైన వాతావరణాన్ని కల్పించడం కోసం రూపొందించబడ్డాయి. మన ముందున్న రోడ్ మ్యాప్ సాంకేతిక పురోగతిని వినియోగించడం, మల్టీ మాడల్ కనెక్టివిటీని మెరుగుపర్చడం,, సుస్థిర, దృఢమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి భరోసా కల్పించగలగటం... మా ప్రభుత్వం యొక్క దృష్టి ఆధునిక పోర్ట్ సదుపాయాలు, సమర్థవంతమైన లాజిస్టిక్స్ పార్కులు,, అనుసంధానమైన రవాణా నెట్ వర్క్ లను సృష్టించడంపై కేంద్రీకృతమైన ఉంది.. ఇది ముందుముందు ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ వాణిజ్య రంగంలో మరింత సమగ్రమైన భాగస్వామిగా మార్చనుంది.. ఈ రోజు జరిగిన చర్చల్లోఎంతో ఉత్సాహంతో పాలుపంచుకోవడంతో పాటు సహకరించిన భాగస్వామ్య పక్షాలు అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ తదుపరి దశ.. అభివృద్ధి ప్రయాణంలో మీ నైపుణ్యం, అవగాహన,, నిబద్ధతతో రూపకల్పన చేసిన ఈ విధానాలు ఎంతో అమూల్యమైనవి. మనం ఈ భాగస్వామ్యాన్ని భవిష్యత్తులో సైతం కొనసాగిస్తూ, రాష్ట్రం యొక్క మారిటైమ్, లాజిస్టిక్స్ రంగం యొక్క పూర్తి శక్తిని వినియోగించేందుకుచొరవ తీసుకుని మనమంతా కలిసి పని చేద్దాం. సమష్టి సంకల్పం, భాగస్వామ్య దృష్టితో, రాబోయే సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాలు, పెట్టుబడులకు దేశంలో ప్రధాన గమ్యస్థానంగా ఆవిర్భవించగలదని నేను విశ్వసిస్తున్నాను. మనం కలిసి ఒక అభివృద్ధి చెందిన, సుస్థిర ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడానికి ముందుముందు మరిన్ని సహాయ సహకారాలతో ముందుకు సాగాలని ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేయడం, లాజిస్టిక్స్ రంగంలో వ్యయాన్ని తగ్గించే విధంగా ఒక ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. భాగస్వామ్య పక్షాల నుంచి విలువైన సూచనల కోసం ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..అదే సమయంలో ప్రైవేట్ భాగస్వామ్యంపై కూడా చర్చించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచుకోండి



## జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ పథకం క్రింద రూ 2 లక్షల చెక్కు తూము గోవర్ధనకు అందజేతం

**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచుకోవాలని సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌లో జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ కోరారు. మండల కేంద్రమైన ఘంటసాల సప్తగిరి గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ జి శ్రీనివాస్ దయాల్ అధ్యక్షతన లబ్ధిదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ బ్యాంకుల్లో అనేక పథకాలు ఉన్నాయని ఆ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం, జీవన సురక్ష బీమా సురక్ష పథకం వాటితో పాటు అనేక పథకాలు ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. రీజనల్ ఆఫీస్ నుండి వచ్చిన ఎఫ్ ఎల్ సి కే శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకానికి 18 సం"ల నుండి 50 సం"ల వరకు రూ 436/- చెల్లిస్తే రూ2 లక్షల సాధారణ బీమా వర్తిస్తుందన్నారు, ప్రధానమంత్రి జీవన సురక్ష భీమ పథకానికి 18 సం"ల నుండి 70 స" లకు రూ.20/- చెల్లిస్తే రూ 2 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే బ్యాంకు నుంచి బంగారం రుణములు, వ్యవసాయ రుణములు, ఎడ్యుకేషన్ రుణములు అనేక రకాల సేవలు అందిస్తున్నారని, సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీ ఇస్తున్నామని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. బ్యాంకు ఖాతాదారుడు తూము శేఖర్ బాబు బీమా జ్యోతి పథకం చెల్లించడంతో గత కొద్ది రోజుల క్రితం మరణించగా అతని భార్య తూము గోవర్ధనకు జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ చేతుల మీదుగా రూ 2 లక్షల చెక్కును మేనేజర్ జి శ్రీనివాస్ దయాల్ ఆమె చేతికి అందించారు. జిల్లా ఆదర్శ రైతు అయినపూడి విజయ్ కుమార్ అహో బలరాం, వడ్లమూడి వెంకట కృష్ణారావు, శ్రీధర్ కే సతీష్, హరిత, గొర్రెపాటి శ్రీనివాసరావు బ్యాంకు సిబ్బంది శ్రీనివాసరావు తదితర ఖాతాదారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ మహిళలకు గౌరవ వేతనం పెంచండి

### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మార్చి 4 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్న ప్రభుత్వం భోజనం తయారు చేస్తున్న మహిళలకు కూడా గౌరవ వేతనం పెంచాల్సిన అవసరం ఉందని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా సూచించారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరుతో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన భోజనం ఎంతో సంతృప్తికరంగా ఉందన్నారు. తాను ఇప్పటికే పలు పాఠశాలల్లో ఈ భోజనాన్ని పరిశీలించానని, భోజనం చేస్తున్న విద్యార్థులు కూడా ఎంతో ఇష్టంతో మధ్యాహ్న భోజనం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంలో చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఇదే సందర్భంలో వంట ఏజెన్సీ మహిళలకు కూడా ప్రస్తుతం ఇస్తున్న మూడువేల రూపాయలు సరిపోవడం లేదని, దానిని పరిశీలించి గౌరవ వేతనం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కుమార్ రాజా కోరారు. దీనిపై సంబంధిత విద్యాశాఖ మంత్రి పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్పీకర్ ఆదేశించారు.

## ఆలపాటి గెలుపుతో పామర్రులో దేశం నాయకుల విజయోత్సవాలు



**పామర్రు మార్చి 4 మేజర్ న్యూస్ :** కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయం సాధించడం పట్ల పామర్రు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విజయోత్సవాలు నిర్వహించారు. పామర్రు మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, తెలుగుదేశం పార్టీ పామర్రు టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, టౌన్ కార్యదర్శి మంతెన రామాంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, దాలిపర్తి ప్రసాద్, పానుగంటి సందీప్, పిచ్చేశ్వరావు తదితర నాయకులు పాల్గొన్నారు.



## రంజాన్ నెల 30 రోజులు ఇఫ్తార్ విందు

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాసాలు ఉంటున్న ఉపవాస దీక్షపరులకు 30 రోజులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని ఆస్థాన అతా ఏ బాగ్ ఏ సర్కార్ తాజుల్ ఔలియా దర్బార్ జంపనీలో సజ్జాదా అల్ ఖాద్రీయ అత మొహమ్మద్ నిజాముద్దీన్ నిజామీ షా తాజ్ ఖాదరి అన్నారు. జంపని దర్బార్ లో ముస్లిం సోదరులకు మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ భగవంతుని దయతో చీమలపాడులో వేంచేసి ఉన్న సూఫీ మహనీయులు గురుదేవులు మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి దివ్య ఆశీస్సులతో ఈ దర్బార్ లో ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉపవాస దీక్ష పరులతో పాటు కుల, మతాలకు అతీతంగా అందరికీ మహా దివ్య అన్న సంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. జగత్ ప్రవర్త వారి కుమార్తె హజరత్ సయ్యదా తాహెరా తయిబా బీబీ ఫాతిమా ఖాతున్ ఏ జన్నత్ సలాములహా అలైహి వారి పరమపదించిన రంజాన్ నెల మూడో రోజున వారి త్యాగాన్ని, ఉపదేశాలను గుర్తు చేస్తూ సత్య బోధనలు ప్రపంచానికి ఆదర్శం కావాలన్నారు.

## కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు మద్దతుగా నిలిచారు

### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ, మేజర్ న్యూస్:** కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలియజేశారు. గుడివాడ టీడీపీ కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రగతికి మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆలపాటి రాజా అఖండ విజయం సాధించేలా కష్టపడిన టీడీపీ - జనసేన - బీజేపీ పార్టీల శ్రేణులను ఎమ్మెల్యే రాము అభినందించారు. ప్రతి రౌండ్లో తిరుగులేని మెజార్టీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించడం గొప్ప విషయం అన్నారు. ఈ ఎన్నికలో పట్టభద్రులు, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ కూటమి అభ్యర్థికి ఏకపక్షంగా తమ ఓటు వేయడం సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు, పట్టభద్రుల ఆకాంక్షలకు అనుగుణంగానే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.

## సిఏలో ఆణిముత్యం దూసుకుపోతున్న కూచి నాగిని

### సిఏ ఇంటర్ ఫలితాలలో అల్ ఇండియా 45వ ర్యాంక్



**పెనుగంచిప్రోలు, మార్చి 4,మేజర్ న్యూస్ :** మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన కూచి నాగిని సిఏ ఫలితాలలో దూకుడును ప్రదర్శిస్తుంది. ఇటీవల సిఎంఏ ఫలితాలలో ఆల్ ఇండియా 12వ ర్యాంకు సాధించిన కూచి నాగిని ఇప్పుడు అదే దూకుడుతో సిఏ ఇంటర్ ఫలితాలలో ఆల్ ఇండియా 45వ ర్యాంకు సాధించింది. ఒక సాధారణ పల్లెటూరు రైతు కుటుంబం నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదివి సిఏ లో ఇంత గొప్పగా రాణించడం అంటే ఆమె ప్రతిభ వెనక వారి తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో పాటు నాగిని పట్టుదల, కృషి కారణమని పలువురు ఆమెను ప్రశంసిస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, మార్చి 4, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ దావాజీ గూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి విద్య నగర్ ఫీడర్ ఈ రోజు ఉదయం 07:00 గంటలు నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ మొత్తం, బస్టాండ్ ఏరియా, విద్యానగర్.మల్లికార్జున స్కూల్ రోడ్డు. మదర్ తెరిసా కాలనీ, ఎండిఓ ఆఫీస్ ఏరియా, బుద్ధవరం రోడ్డు, మెయిన్ రోడ్ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

## గెలాక్సీ ఎ56 5జీ, గెలాక్సీ ఎ36 5జీలను విడుదల చేసిన సామ్‌సంగ్ ఇండియా




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారత దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, అద్భుతమైన మేధస్సుతోకూడిన గెలాక్సీ ఎ56 5జీ, గెలాక్సీ ఎ36 5జీలను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. సృజనాత్మకతను తిరిగి ఊహించుకోవడానికి అద్భుతమైన శోధన, దృశ్య అనుభవాలతో, పూర్తిగా కొత్త డిజైన్ భాషతో, కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు మెరుగైన మన్నిక, పనితీరును కలిగి ఉంటాయి. అలాగే బలమైన భద్రత, గోప్యతా రక్షణను సైతం కలిగి ఉంటాయి. గెలాక్సీ ఎ56, గెలాక్సీ ఎ36 ఇప్పుడు సామ్‌సంగ్ డాట్ కామ్, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్, పార్టనర్ స్టోర్‌లు ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయి

## మార్కెట్ అస్థిరతల నిర్వహణ హామీతో ఐసిఐసిఐ ప్రు గిఫ్ట్ సెలెక్ట్

ICICI PRUDENTIAL LIFE INSURANCE

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 'ఐసిఐసిఐ ప్రు గిఫ్ట్ సెలెక్ట్'ను పరిచయం చేసింది. ఇది దీర్ఘకాలిక పొదుపు ఉత్పత్తి, వినియోగదారులకు లిక్విడిటీని అందిస్తూనే హామీ ఇవ్వబడిన తక్షణ ఆదాయాన్ని అందిస్తుంది. ఈ ఉత్పత్తి కస్టమర్లకు హామీ ఇవ్వబడిన ఆదాయం ఎప్పుడు ప్రారంభించాలో ఎంచుకోవడం సహా, హామీ ఇవ్వబడిన ఆదాయం యొక్క వ్యవధి, మెచ్యూరిటీ సమయంలో వారు పొందగల మొత్తం వంటి వాటిని సైతం ఎంచుకునే అవకాశం అందిస్తుంది. అదనంగా, లైఫ్ కవర్ భాగం కుటుంబానికి ఆర్థిక భద్రతను నిర్ధారిస్తుంది. ఉత్పత్తి యొక్క ప్రత్యేక లక్షణాలలో ఒకటి పెరుగుతున్న ఆదాయ ఎంపిక, దీనిలో ఆదాయం సంవత్సరానికి 5 శాతం చక్రవడ్డీ రేటుతో పెరుగుతుంది. తద్వారా వినియోగదారులు ద్రవ్యోల్బణాన్ని నిర్వహించడానికి సహాయపడుతుందని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రొడక్ట్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పాల్టా తెలిపారు.



## ప్రపంచ మహిళ దినోత్సవ వారోత్సవాలు

**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రపంచ మహిళా దినోత్సవం వారోత్సవాలు భాగంగా మంగళవారం ఇన్చార్జి సిడిపిఓ కృష్ణకుమారి ఆధ్వర్యంలో మాగల్లు లింగాలపాడు, నందిగామ సెక్టార్ లోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార ప్రదర్శన నిర్వహించారు, బాలింతలు గర్భిణీ మహిళలు పరిపూర్ణ ఆరోగ్యానికి పిల్లల ఎదుగుదలకు పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు తల్లులకు గర్భిణీలకు ఇస్తున్న పలు పథకాలను తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కరుణకుమారి, వెంకట్రావమ్మ, తారాబి అంగన్వాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల పార్సిల్ విధానాన్ని నిలిపివేయాలి



**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్:** పట్టణంలో ప్లాస్టిక్ కవర్ లలో టీ పార్సిల్ విధానాన్ని నిలుపువేయాలని కోరుకుంటూ వినతి పత్రం మంగళ వారం ఎన్టీఆర్ జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నందిగామ పట్టణంలో ఉన్న అన్ని టీ స్టాల్ లో టీ పార్సిల్లు ప్లాస్టిక్ కవర్లలో పార్సిల్ ఇవ్వడం వలన అనేకమంది అనారోగ్యం పాలవుతున్నారు. ఈ విధంగా ఎక్కువ సార్లు తాగిన వ్యక్తి మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించగా, నందిగామ గవర్నమెంట్ హాస్పిటల్ సైతం రోగులకు సైతం ప్లాస్టిక్ కవర్లో టీ తీసుకు వెళుతున్నారు. ఈ విధానాన్ని వెంటనే అరికట్టాలని కోరుతూ, వినియోగించే వారికి సైతం అవగాహన కల్పించాలని వెంటనే ప్లాస్టిక్ కవర్ల టీకాఫీ పార్శిల్ విధానాన్ని నిషేధించాలని కోరుతూ నందిగామ మున్సిపల్ కమిషనర్ రమణ బాబు కి పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు వినతి పత్రం అందజేశారు.

## కమిషనర్‌కు సమస్యలు తీర్చాలని కాలనీవాసుల వినతి



**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు అనాసాగరం కాలనీ వాసులు మంగళవారం ఉదయం కమిషనర్ ఈవీ రమణ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నివాసముంటున్న కాలనీవాసులు మాట్లాడుతూ మాకు నివాసమున్నచోట వీధి దీపాలు ఏర్పాటు చేయాలని రాత్రివేళలో పలు రకాల ఇబ్బందులు గురవుతున్నామని అలాగే వీధుల వెంబడి ఉన్నటువంటి పిచ్చి మొక్కలు ముళ్లపదులు శుభ్రం చేయాలని వినతి పత్రం అందిస్తూ తెలియపరిచారు.అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో కంటే సమయానికి తాగునీరు అందిస్తున్నందుకు కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు.కమిషనర్ ఈవీ రమణబాబు మాట్లాడుతూ తక్షణమే పరిశీలించి సమస్యకు పరిష్కారం చేస్తామని తెలిపారు.

## బాల సాయి విద్యార్థుల ప్రభంజనం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రాంగణ నియామకంలో స్థానిక శ్రీ బాల సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాండెంట్ కుందేటి విజయ్ కుమార్ అన్నారు.మంగళవారం ప్రిన్సిపల్ పి. జగదీష్ బాబుతో కలిసి విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మార్చి 20 న ఇన్ఫోసిస్ కంపెనీ ప్రతినిధులు గుంటూరులోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్‌లో ఉమ్మడి కృష్ణా,గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి విద్యార్థులు ఆన్లైన్ పరీక్షకు హాజరు కాగా, మచిలీపట్నం కు చెందిన108 మంది బాలసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు హాజరై, 55 మంది ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని, తిరిగి మార్చి 21 న నిర్వహించిన ఇంటర్వ్యూలో 49 మంది విద్యార్థులు ప్రభంజనం సృష్టించి ఉద్యోగాలు సంపాదించి చరిత్ర సృష్టించారన్నారు.

# ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ఎంపీకి వినతి



**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సీఎం రోడ్‌లో ఆయుష్ డిపార్ట్మెంట్‌కు చెందిన 16 సెంట్ల స్థలంలో 25 పడకల ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటుకు నందిగామ లోని వివిధ స్వచ్ఛంద సంస్థలు, విశ్వ హిందూ పరిషత్ తో పాటు వివిధ హిందూ, ముస్లిం, క్రైస్తవ ధార్మిక సంస్థలు, కార్మిక, ప్రజా సంఘాలకు చెందిన 90 సంస్థల ప్రతినిధులు సంతకాలు చేసిన వినతి పత్రంతోపాటు ఎమ్మెల్యే సౌమ్య లేఖను జతచేసి మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, పూర్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కాపా భానుప్రసాద్, కె.వి.ఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పచ్చ ఉమామహేశ్వరగుప్త లు ఎంపీ కేశినేని చిన్న కి అందజేశారు. ఆయుష్ వైద్య విధానాలపైన ఆయుర్వేద, యోగ, హోమియో, యునానీ, సిద్ధ వైద్య విధానాలకు చెందిన రీసెర్చ్ కేంద్రాలతో పాటు బౌద్ధ వైద్య విధానమైన సోవరిపా కూడా ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి, ప్రాచీన సాంప్రదాయ వైద్యవిజ్ఞానంలో దాగి ఉన్న గొప్పతనానికి సాంకేతికతను జోడించి ఆ వైద్య విజ్ఞాన ఫలాలను నందిగామ పరిసర ప్రాంతవాసులకు "ఆయుష్ గ్రిడ్" ద్వారా అందించవలసిందిగా కోరారు. ఈ వినతిపత్రాన్నికి సానుకూలంగా కెసినేని శివనాథ్ స్పందించారు. ఈ ప్రపోజల్ ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మచ్చలు, స్థానిక ఎమ్మెల్యే తో చర్చించి ఆయుష్ అధికారులతో తక్షణమే ఈ ప్రాజెక్ట్ వివరాలతో కూడిన ఎస్టిమేట్స్ తయారు చేయించి కేంద్ర ఆయుష్‌శాఖ మార్చులకు అందజేసి ప్రత్యామ్నాయ వైద్యవిధానాల పరిశోధనలకు పట్టుకొమ్మగా నందిగామను తీర్చిదిద్దుతానని హామీఇచ్చారు.

## హ్యాపీ ఉమెన్ హెల్తీ ఉమెన్ అవగాహన కార్యక్రమం



**పెనుగంచిప్రోలు, మార్చి 4, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఐసీడీఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీభార్గవి ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్వాడి 8వ కేంద్రంలో మహిళలకు హ్యాపీ ఉమెన్ హెల్తీ ఉమెన్ అవగాహన కార్యక్రమంను చేపట్టారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాల కార్యక్రమాలు భాగంగా ఉమెన్ అండ్ హ్యాపీ ఉమెన్ కార్యక్రమాన్ని ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిల్లల తల్లులు, కిషోరి బాలికలు, గర్భవతులు, బాలింతలను ఆహ్వానించి వారికి న్యూట్రిషన్ విలువలు గురించి వివరించటం జరిగింది. యోగ కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉషారాణి, హెల్త్ అండ్ న్యూట్రిషన్ మాధురి, యోగా శిక్షణ లక్ష్మి, సుధారాణి, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొనడం జరిగింది అని తెలిపారు.

## 7న సబ్ జూనియర్స్ బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపిక



**మొవ్వ (మార్చి 4) మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి కృష్ణాజిల్లా సబ్ జూనియర్స్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అప్పికట్ల రామారావు తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొని వారు పాల్గొను బాల బాలికలు 2009 మార్చి 30వ తేదీ నాటికి జన్మించి ఉండాలని, 55 కేజీల బరువు లోపు బరువు ఉండాలని క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో ఏడవ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు పాఠశాల క్రీడా మైదానంలో ఎంపిక కమిటీకి ముందు హాజరు కావాలని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 9704063555, 9398268313 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని వ్యాయామ ఉపాధ్యాయులు రామారావు తెలిపారు.

## వార్షికోత్సవాలకు నగదు వితరణ



**మొవ్వ (మార్చి 4) మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు మండవ నీలవేణి తమ తండ్రి కీర్తిశేషులు మండవ వెంకటరత్నం జ్ఞాపకార్థం 50 వేలు నగదును జిల్లా విద్యా శాఖాధికారి పివి.జె.రామారావు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యదేవర శ్రీదేవి కి అందించారు. ఈ నగదును ఫిక్స్ డిపాజిట్ చేసి తద్వారా వచ్చిన వడ్డీని ప్రతి ఏడాది పాఠశాలలో జరిగే వార్షికోత్సవానికి వాడుకోవాలని పాఠశాల విద్యా కుటుంబానికి నీలవేణి సూచించారు.



## జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్‌లో
## ఎస్.ఆర్.జి.ఇ.సి క్రీడాకారుల ప్రతిభ

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ టీములు ఎస్.ఆర్.ఎం.ఎపి యూనివర్సిటిలో ఫిబ్రవరి 27,28, మార్చి 1 వ తారీఖులలో నేషనల్ లెవల్ స్పోర్ట్స్ ఫెస్ట్ లో మహిళల వాలీబాల్, కబడ్డీ లో ప్రథమ స్థానం, పురుషుల మహిళల కంబైన్డ్ చెస్ లో ప్రథమం, పురుషుల కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించారని, అలాగే జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ హైదరాబాద్ లో నిర్వహించిన నేషనల్ ఫెస్ట్ లో మహిళల ఖోఖో విభాగంలో ద్వితీయ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.కరుణ కుమార్ తెలియచేశారు. ఈ కళాశాల టీములు అన్ని రకాల క్రీడా పోటీలలో జె.ఎన్.టి.యూ పోటీలలో, ఇతర క్రీడా పోటీలలో బహుమతులు, విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన విద్యార్థులను కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఎం.శివ శంకర్, జి.వెంకటేష్, డి.పూజితలు, కళాశాల యాజమాన్యము, వైస్ ప్రిన్సిపాల్స్ డా.పి.కోదండ రామారావు, డా.ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డా.పి.రవీంద్ర బాబు, వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్





**వత్సవాయి, మార్చి 4, మేజర్ న్యూస్ :** మండలంలో మక్కపేట గ్రామపంచాయతీ పరిధిలో "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్"లో భాగంగా మంగళవారం గ్రామము లోని ఇండ్ల నుండి క్లాప్ మిత్రాలు ద్వారా తడి చెత్త, పొడి చెత్త సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ గోపి కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో క్లాప్ మిత్రాల ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళి తడి చెత్త పొడి చెత్త సేకరించడం జరుగుతుంది అని అన్నారు.గ్రామంలో ఎక్కడ రోడ్డు ప్రక్కన చెత్త వేయడానికి వీలు లేదని అలా వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని టామ్ టామ్ ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు.జిల్లా లోనే ఈ గ్రామ పంచాయతీ ని ఉత్తమ పంచాయతీ గా తీర్చి దిద్దాలనే సంకల్పం తోనే పనిచేస్తున్నామన్నారు.గ్రామంలో ఉన్న ప్రజలందరూ మా సిబ్బంది కి సహకరించాలని ఆయన కోరారు.మా పై అధికారుల సూచనలతో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా ముందుకు తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యంతో ప్రతి రోజు క్లాప్ మిత్రాలతో ముందుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

# రొండి కృష్ణ యాదవ్‌కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

## కృష్ణాజిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన రెండు యాదవుల స్థానాలలో ఒకటి రొండి కృష్ణ యాదవ్‌కి ఇవ్వాలని కృష్ణాజిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం చైర్మన్ దిద్దుకురి వెంకట కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనిస్తుంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న శ్రమ, దూర దృష్టితో మీరు తీసుకునే నిర్ణయాలు మేము ఎప్పుడూ స్వాగతిస్తాము. మాకెల్లప్పుడు ఆమోదయోగ్యమే. మీ పట్ల మాకు పూర్తి విశ్వాసం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మా సంఘాలన్నీ కలిసికట్టుగా పనిచేసే తెలుగుదేశం పార్టీ, కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసాము. ఆ క్రమంలో మా సంఘాలన్నిటిని ఒక తాటి మీద నడిపి కూటమి విజయానికి అహర్నిశలు శ్రమించిన వ్యక్తి రొండి కృష్ణ యాదవ్ కోటమి గెలుపులో ఆయన పాత్ర కృషిని, సేవను మేము ఎప్పటికీ మర్చిపోలేము అంతేకాకుండా మచిలీపట్నం పార్లమెంటరీ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో, బీసీలను, యాదవులను సమైక్య పరచి కూటమి విజయంలో తనదైన పాత్రను పోషించారు.

విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలు, ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో కైకలూరు, నూజివీడు నియోజకవర్గాలలో ఎంపీ, ఎమ్మెల్యే కూటమి అభ్యర్థుల విజయం కోసం తీవ్రంగా కృషి చేశారు. ముప్పై సంవత్సరాల రాజకీయ జీవితంలో సేవాభావం, అంకితభావంతో పనిచేయటమే తప్ప పదవులు ఆశించని గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి. అలాగే కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాలలో బీసీయాదవ సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత. దివంగత బచ్చుల అర్జునుడు యాదవ్ మన పార్టీ తరఫున ఎమ్మెల్సీ పదవిని కేటాయించి యాదవుల పట్ల మీకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన మరణానంతరం యాదవ సామాజిక వర్గానికి శాసనమండలలో స్థానం లేదని భావన మా సామాజిక వర్గంలో ఉంది. ఆ స్థానాన్ని భర్తీ చేసే నాయకుడు రొండి కృష్ణ యాదవ్ మాత్రమే.. ఆయన నాయకత్వంలో మన పార్టీ మరింత బలోపేతం అవుతుందని మేము మనస్ఫూర్తిగా నమ్ముతున్నాం. కావున ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా గొర్రెలు, మేకల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శాసనమండలిలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో యాదవ కులానికి కేటాయించండి



**పెడన, మేజర్ న్యూస్ :** శాసన మండలికి సంబంధించిన ఉమ్మడి కృష్ణాజిల్లాలలో యాదవ కులానికి సంబంధించిన వ్యక్తికి కేటాయించాలని నియోజకవర్గ యాదవ సంఘం సభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ని కోరారు. ఈ మేరకు పట్టణంలో వారు పాత్రికేయుల సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం యాదవ కులానికి ఒకే ఒక్క సీటు కేటాయించడం ఇప్పుడు ఆ ఎమ్మెల్యే ఏలూరు జిల్లాకి వెళ్లిపోవడం జరిగిందని ఉమ్మడి కృష్ణా జిల్లాలో యాదవ కులానికి సంబంధించిన ఒక అభ్యర్థి కూడా లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఉమ్మడి కృష్ణాజిల్లాలో శాసనమం డలికి సంబంధించిన సీటు యాదవ కులానికి కేటాయించాలని కోరుతున్నామన్నారు. శాసన మండలికు సంబంధించిన ఐదు సీట్లు ఈ నెలా ఖరకు పదవి కాలం పూర్తవుతున్న నేపథ్యంలో గతంలో ముగ్గురు తమ కులానికి చెందిన శాసన మండలిలో ఉన్నారని ఇప్పుడు కనీసం ఒకరికైనా కేటాయించాలని పేర్కొంటున్నారు. తమ కులానికి చెందిన ఉమ్మడి కృష్ణా జిల్లాల అభ్యర్థిగా రొండి కృష్ణ యాదవ్ను నియమిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంగమోలు శివ నారాయణ, కన్నెపోటీ సాయికిరణ్, పుట్టి కృష్ణ ప్రసాద్, చేవూరి విజయ్ కుమార్, తదితరులు ఉన్నారు.



## పోలీస్‌ల ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు

**పామర్రు మార్చి 4 మేజర్ న్యూస్ :** పోలీసుల ఆధ్వర్యంలో పామర్రు మండల పరిధిలోని జుజ్జువరంలో గల ఉషోదయ పబ్లిక్ స్కూల్ లో మంగళవారం వక్తృత్వం పోటీలు నిర్వహించారు. పామర్రు ఎస్సై శివరామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థినిలతో మహిళలకు డిజిటల్ భద్రత, సోషల్ మీడియాలో గోప్యతను రక్షించడం, ఆత్మరక్షణ తదితర అంశాలపై ఈ పోటీలను ఏర్పాటు చేశారు. అలాగే ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికి అవసరమని, మహిళలకు పని ప్రదేశాలలో భద్రత కల్పించడం, వేధింపులపై మౌనాన్ని వీడి తగు చర్యలు నిమిత్తం ఫిర్యాదు చేయడం, బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు భద్రత, మహిళలకు భద్రత ఇవ్వడంలో పురుషుల పాత్ర వంటి అంశాలను ఈ వక్తృత్వ పోటీలలో విద్యార్థులు కూలంకషంగా వివరించారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

## జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రానున్న వేసవిలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ గ్రామీణ నీటి సరఫరా, మున్సిపల్, ఇరిగేషన్, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులతో వేసవిలో తాగునీటి సమస్యకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మచిలీపట్నం, పెడన, గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి లీకైన పైప్ లైన్లు, చేతిపంపులకు మరమ్మతులు చేపట్టడం వంటి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అవసరమైన పనులకు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. మచిలీపట్నం, పెడన మున్సిపాలిటీలకు తరకుటూరు స్టోరేజ్ నుంచి తాగునీరు సరఫరా అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఏప్రిల్ నెలలో కాలువలకు నీటిని విడుదల చేసినప్పుడు పూర్తిస్థాయిలో నింపాలన్నారు. అదేవిధంగా గ్రామీణ శివారు ప్రాంతాలలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో ట్యాంకర్లతో తాగునీటిని అందించాలన్నారు. గుడివాడలోని టిడ్కో గృహ సముదాయాలకు సరఫరా చేస్తున్న నీరు సరిపోవటం లేదని, నీటి వనరులను పెంచాల్సిన అవసరం ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రస్తుతం సమస్య తలెత్తకుండా ఉండేందుకు అదనంగా ట్యాంకర్లతో సరఫరా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక అధికారి నటరాజన్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, సిపిఓ గణేష్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ అఖండ మెజార్టీ విజయం

### హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



**గన్నవరం, మార్చి 4, మేజర్ న్యూస్ :** కృష్ణ-గుంటూరు జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ 82 వేల 320 ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించడం పట్ల ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపును ప్రజల గెలుపుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ.. ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు టీడీపీ పై పట్టభద్రులకు ఉన్న అభిమానం, నమ్మకానికి ప్రతీక అని అభివర్ణించారు. ఈ విజయం కూటమికి మరింత బలాన్ని తీసుకొస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు మేలు చేసే నాయకత్వానికి ప్రజలు తగిన గుర్తింపు ఇస్తారని మరో సారి రుజువైంది' అని అన్నారు. వైసీపీ అసత్య ప్రచారాలను పట్టభద్రుల తిప్పికొట్టారని అన్నారు. ప్రగతికి, అభివృద్ధికి ఓటు వేయండని చెప్పామని, ఆ మేరకు విద్యావంతులు ఓట్లు వేశారని వివరించారు. ఈ ఘన విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త, నేతలకు అభినందనలు తెలిపారు.

## జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్‌కి కృష్ణ శేష సాయి ఎంపిక



**గన్నవరం, మార్చి 4, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి అండర్ 14 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన పోలుకొండ కృష్ణ శేష సాయి ఎంపికైనట్లు ఫెన్సింగ్ శిక్షకులు ధనియాల నాగరాజు బుధవారం పత్రికలకు తెలిపారు. నూజివీడు సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో 8 వ తరగతి విద్య నభ్యశిస్తున్నాడు. ఫెన్సింగ్ క్రీడ పట్ల అమితమైన ఆసక్తిని పెంచుకున్న కృష్ణ శేష సాయి గన్నవరం క్రీడాప్రాంగణంలో శిక్షణ ప్రారంభినట్లు అయన తెలిపారు. మార్చి 1, 2 తేదీలలో కంచికచర్లలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 శాబర్ క్రీడా విభాగం వ్యక్తిగత పోటీలో ప్రతిభ కనబరచి కాంశ్య పతకం కైవసం చేసుకున్నట్లు నాగరాజు తెలిపారు. మార్చి రెండవ వారంలో పాండిచెరి రాష్ట్రంలో జరుగబోయే జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ అండర్ 14 బాలుర రాష్ట్ర జట్టు తరపున కృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ధనియాల వివరించారు. నైపుణ్యం ప్రదర్శించిన కృష్ణను జిల్లా కార్యదర్శి నాగం సతీష్ బాబు అభినందించారు.

## పవన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ దువ్వాడపై కేసు నమోదు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావుపై పెడన నియోజవర్గ జనసేన నాయకులు, కృష్ణ జిల్లా జనరల్ సెక్రెటరీ బత్తిన హరి రామ్ ఆధ్వర్యంలో మచిలీపట్నం డి.ఎస్.పి ఆఫీస్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్టేట్ లీగల్ సెల్ నాయకుడు సింగలూరి శాంతి ప్రసాద్, జిల్లా లీగల్ సెల్ నాయకులు తలుపుల రామరాజు, లక్ష్మణ్ రాజు, సిద్దినేని సాయిబాబు, కృత్తివెన్ను మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు తిరుమాని రామాంజనేయులు, పెడన నియోజవర్గ జనసేన నాయకులు కనపర్తి వెంకటేశ్వర రావు, గుడివాడ వెంకటరావు, కోళ్ల నాగ రమేష్, మద్దినేని కొండ, నవీన్ కృష్ణ, మత్తి పూర్ణచంద్రరావు, సమ్మెట గణపతి, చిన్ని, రామకృష్ణ, సంతోష్, పాండు రంగారావు, కనపర్తి ఆశీర్వాదం, వంశి, కమ్మిలి శ్రీనివాసరావు, తిరుమాని, వీరస్వామి, పెడన జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ పానల్స్ పరిశీలించిన ఎంపీడీఓ



**జగ్గయ్యపేట, మార్చి 4, మేజర్ న్యూస్:** మండలంలో ధర్మవరప్పాడు తండా గ్రామపంచాయతీ వద్ద చంద్రశేఖర్ రావు ఇంటి దగ్గర సోలార్ రూఫ్ ఇన్స్టాలేషన్ చేసిన 3కె డబ్ల్యూ సోలార్ విద్యుత్ పానల్స్ ను పరిశీలించి, దాని వలన పలు ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.నితిన్, ఏపిఎం వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి జి.సైదా నాయక్, గీతాబాయి, గ్రామ లైన్ మేన్ గోపరాజు, తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ కృష్ణకుమారి

**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం 7,8,9,10 వార్డు సచివాలయాల్లో పర్యటించిన నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి వార్డు సచివాలయాల్లో పూర్తిస్థాయిలో సిబ్బంది హాజరుకావాలని, సచివాలయ పరిధిలో శానిటేషన్, తాగునీరు, విద్యుత్ దీపాల కొరత, రోడ్ల నిర్మాణం, ఇటువంటి సమస్యలు ఏమైనా ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే గౌరవ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యతో సంప్రదించి పూర్తిస్థాయిలో సమస్యల పరిష్కార దిశగా ముందుకు వెళ్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ పరిధిలోని కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, కూటమి నాయకులు కొండూరు వెంకటరమణ, ఈపూరి నాగేశ్వరరావు అమ్మినేని జ్వాలా ప్రసాద్,గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో ప్రత్యేక శ్రద్ధతో పారిశుధ్య చర్యలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు పంచాయతీ ఏరియాలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ జిల్లా, స్వచ్ఛ గుడ్లవల్లేరు సాధనలో భాగంగా తడిచెత్త, పొడిచెత్త సేకరణ, పారిశుధ్య చర్యలు ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళికబద్ధంగా రోజువారీ నిర్వహిస్తున్నారు. హరిత రాయబారులు ప్రతిరోజూ ఇంటింటికి వెళ్ళి తడి, పొడి చెత్తలను విడివిడిగా సేకరిస్తున్నారని, సంపద కేంద్రాలకు తరలించి వేరువేరుగా పిట్స్ లలో



నింపుతూ వర్మీ కంపోస్టు తయారీ చేస్తున్నారు. ప్రజలకు పంపిణీ చేసే నీటిని సంపులు, టెయిల్ ఎండ్ పాయింట్, పబ్లిక్ ట్యాపులు, వాటర్ ప్లాంట్ల వద్ద సేకరించి పరీక్షలు నిర్వహించగా నీరు సురక్షితంగా వున్నట్లు తేలిందని, అదేవిధంగా ప్రతిరోజు నీటిని వదులు సమయంలో బ్లీచింగ్ తో క్లోరినేషన్ చేయటం జరుగుతుందని, పారిశుధ్య చర్యల్లో భాగంగా రోడ్లు, డ్రైనుల వెంబడి, పబ్లిక్ ప్రదేశాల్లో బ్లీచింగ్ చల్లడం, దోమలమందు పిచికారీ చేయడం జరుగుతుందని కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు తెలిపారు.

## అవనిగడ్డ, కోడూరు ప్రధాన రహదారి సమస్యను వివరిస్తున్న విక్కుర్తి



**అవనిగడ్డ మేజర్‌న్యూస్ :** అవనిగడ్డ, కోడూరు రహదారి సమస్యను ఆర్అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయూముల్లా కు అవనిగడ్డ నియోజకవర్గ ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అమరావతిలోని చీఫ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి కొద్దిసేపు చర్చించారు. అవనిగడ్డ కోడూరు ప్రధాన రహదారి సమస్యను ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్ళి సంబంధిత సమస్యలపై చర్చించనట్లు చెప్పారు. రహదారి సరిగా లేకపోవటం వలన కోడూరు మండల ప్రజలను పడుతున్న ఇబ్బందులను, అవస్థలను విక్కుర్తి వివరంగా వివరించారు. చీఫ్ ఇంజనీర్ వెంటనే స్పందించి రహదారి కాంట్రాక్టరుకు ఫోన్ చేసి వెంటనే రహదారి పనులను ప్రారంభించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా రహదారి పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తానని ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ చెప్పినట్లు విక్కుర్తి చెప్పారు. నియోజకవర్గంలోని పలు రహదారి సమస్యలను కూడా చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్ళ టం జరిగిందని ఈ సందర్భంగా తమకు గల పరిచయాలను ఇరువురు నెమరువేసుకున్నామన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సబ్ రిజిస్ట్రార్

### మల్కాపురం,ముచ్చింతాల గ్రామాల రిజిస్ట్రేషన్ కొనసాగింపు

### గ్రామ పంచాయతీ పెండింగ్ సెస్ టిడి అమౌంట్ ఏప్రియల్‌లో విడుదల

### జిల్లా సబ్ రిజిస్ట్రార్ పివివి దుర్గా ప్రసాద్



**జగ్గయ్యపేట, మార్చి 4, మేజర్ న్యూస్ :** పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను ఆకస్మికంగా యన్.టి.ఆర్ జిల్లా రిజిస్ట్రార్ పివివి దుర్గా ప్రసాద్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో సుమారు 44 కోట్ల చిల్లర ప్రభుత్వ టార్గెట్ లో 2023 ఏప్రియల్ నుండి 2024 మార్చి నాటికి 10788 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తో సుమారు 39కోట్ల 17 లక్షల ఆదాయంతో 34 శాతంగా ఉంది. ప్రస్తుతం 59 కోట్ల 18 లక్షల టార్గెట్ రావల్సిఉండగా 2024 ఏప్రియల్ 2025 మార్చి నేటి వరకు 8601 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తో 29కోట్ల 83 లక్షల ఆదాయం మాత్రమే వచ్చిందన్నారు. దీనితో గత ఏడాది కన్న 1049 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ లు తగ్గటమే కాకుండా -18 శాతం ఆదాయం ఈ కార్యాలయం నుండి తగ్గిందన్నారు. ఇప్పటికే మల్కాపురం, ముచ్చింతాల రిజిస్ట్రేషన్ కొనసాగడం లేదన్న మీడియా వారి సమాచారంతో అత్యవసరంగా డిఆర్, డిఐజి తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్యను తిరిగి రిజిస్ట్రేషన్ కొనసాగించేలా పరిష్కరించారు. ఇదేకాకుండా ఎక్కడ లేని సమస్య జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి నవంబర్ 2023 నుండి నేటి వరకు రావాల్సిన సెస్ టిడి అమౌంట్ అందక పంచాయతీలు ఇబ్బందులు పడుతున్నాయన్న మీడియా వారి ప్రశ్నలకు ఇది జిల్లా కలెక్టర్ వారి దృష్టిలో కూడా ఉందని, పంచాయతీ పెండింగ్ అమౌంట్ ను త్వరలో ఏప్రియల్ మాసం లో వారికి చెల్లిస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే క్లర్క్ ఆఫీస్ సబార్డినేట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన అన్నారు. ఎటువంటి అభ్యంతరం లేని ఓటియస్ కు పట్టాలకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. త్వరలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బిల్డర్లతో రిజిస్ట్రేషన్ పెంచడానికి అవగాహన మీటింగ్ పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్, సిబ్బంది, బిల్డర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి గెలుపుకు సహకరించిన పట్టభద్రులకు కృతజ్ఞతలు



**పామర్రు మార్చి 4 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పట్ల పట్టభద్రులు ఆకర్షితులై తమ కూటమి అభ్యర్థులకు ఘన విజయం చేకూర్చారని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు భారీ మెజారిటీతో ఘనవిజయం అందించిన ప్రతి ఒక్క పట్టభద్రునికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశ చరిత్రలోనే మొదటి ప్రాధాన్య ఓటుతోనే 86 వేలకు పైబడి అఖండ మెజార్టీని అందించిన పట్టభద్రులకు అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు నిరుద్యోగ భృతిని కూడా అందించే కార్యక్రమాన్ని చేపట్టబోతుందన్నారు. తమ ప్రభుత్వంపై నమ్మకంతో పట్టభద్రులు ఈ విషయాన్ని గుర్తించి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించారని పేర్కొన్నారు. గత 9 నెలల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన హామీలలో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, దానిని దృష్టిలో ఉంచుకునే తమ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. దీన్ని గమనించిన పట్టభద్రులు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని పేర్కొన్నారు. గత పాలకులు చేసిన పాపాలు ఇంకా పూర్తిగా తొలగిపోలేదని వాటిని అదిరోహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆలపాటి గెలుపుకు కృషిచేసిన నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మహిళల భద్రత, రక్షణ అందరి ధ్యేయం కావాలి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా గుడ్లవల్లేరు పోలీసుల ఆధ్వర్యంలో "మహిళల భద్రత, రక్షణ" అనే అంశంపై మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళలను ఉద్దేశించి ఎస్ఐ ఎన్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అనన్య సామాన్య మైనదని, వివిధ రకాల సవాళ్లు ఎదుర్కొంటున్నారని భద్రత కల్పనలో వ్యక్తిగత జాగ్రత్తలే కాకుండా, ప్రభుత్వ, కుటుంబ, సమాజ స్థాయిల్లో మార్పులు రావాలన్నారు. డిజిటల్ యుగంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందడంతో మహిళలు సోషల్ మీడియాలో వెలిబుచ్చే అభిప్రాయాలపై హ్యాకర్ల ట్రోలింగ్, ఆన్‌లైన్ వేధింపులకు గురయ్యే పరిస్థితి తెచ్చిపెట్టిందని స్ట్రాంగ్ పాస్‌వర్డ్స్ ఉపయోగించి, అనవసరమైన షేరింగ్‌ను నివారిస్తూ, సైబర్ క్రైమ్ విభాగ శిక్షణ కలిగి, వేధింపులకు గురైతే భయపడకుండా సమాచారం అందించాలన్నారు. విద్యార్థినులపై జరిగే వేధింపులు, అఘాయిత్యాలపై ఆత్మరక్షణ కళలు కరాటే, తైక్వాండో, నేర్చుకోవడం తప్పనిసరని, ప్రభుత్వాలు, విద్యా సంస్థలు, పోలీస్ శాఖలు ఉచితంగా ఆత్మరక్షణ శిక్షణ అందించాలన్నారు. మహిళ తన భద్రతకు బాధ్యత వహించగలిగితే, సమాజం కూడా మరింత బాధ్యతా యుతంగా మారుతుందన్నారు. కార్యాలయాల్లో, పబ్లిక్. ప్రదేశాల్లో లైంగిక వేధింపులను నివారించడం, మహిళల భద్రతపై ఎదురయ్యే సవాళ్ళు, పరిష్కార మార్గాలు, అవగాహనా కార్యక్రమాలతో స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. సీసీటీవీ కెమెరాలు, మహిళా హెల్ప్‌లైన్‌లు, పోలీస్ పెట్రోలింగ్ వంటి భద్రతా ఏర్పాట్లు మరింత పెరగాలని, పౌరులు కూడా మహిళలను గౌరవించే మనస్తత్వాన్ని పెంచుకోవాలని, మహిళల భద్రతలో పురుషుల పాత్రపై ప్రతి తండ్రి, అన్న, భర్త, స్నేహితుడు మద్దతుగా అందరు నిలవాలన్నారు. మహిళల భద్రత ఒక రోజు మాత్రమే చర్చించాల్సిన విషయం కాదని, నిత్యం పాటించాల్సిన ధర్మం. మహిళల భద్రత కోసం ప్రభుత్వం, కుటుంబం, సమాజం కలిసి పనిచేసి, యువతలో మానసికత పెరిగి, సంస్కృతి మెరుగుపడుతూ నిర్భయంగా జీవించగల సమాజాన్ని అందరం కలసి నిర్మిద్దామంటూ ఎస్ఐ సత్యనారాయణ హితవుపలికారు. మహిళా, శక్తిటీమ్ పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థినుల భద్రత రక్షణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగహన కలుగచేసారు. కార్యక్రమంలో ఎంఇఓ జగన్మోహనరావు, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.



## ఆదర్శనీయులు ప్రదీప్ కుటుంబ సభ్యులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఇటీవల బ్రెయిన్ డెడ్‌తో మరణించిన ప్రదీప్ అవయవాలను ఎనిమిది మందికి దానం చేసిన ప్రదీప్ తల్లిదండ్రులు ఎందరికో ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక ఓటవార్డులోని పాత ఎల్ఐసి బజార్లో ఉంటున్న బచ్చు ప్రదీప్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కలిసి పరామర్శించారు. 8 మంది జీవితాలలో వెలుగు నింపిన ప్రదీప్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రదీప్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ఆ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు.

# జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి...



**విజయవాడ మేజర్‌న్యూస్ :** ఏడాది పొడవునా అలుపు లేకుండా కుటుంబ, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగినుల మానసిక సాంత్వన కోసం, శారీరక దృఢత్వం కోసం ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో అవసరమని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన శాఖల మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎన్జీజీఓ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో బందర్ రోడ్ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో మంగళవారం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రెండు శాతం ఉన్న క్రీడల కోటాను మూడు శాతానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన స్పోర్ట్స్ పాలసీలో ప్రకటించారన్నారు. ప్రతి ఒక్క మహిళ ఏడాదిలో ఒక్క వారం రోజుల సమయాన్ని క్రీడలకు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించిన అందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందన్నారు. మానసిక ఉల్లాసంతో మహిళలు శారీరకంగా దృఢంగా తయారవుతారని తద్వారా ఒత్తిడిని జయించి ఆరోగ్యంగా ఉంటారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా వారికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రత్యేకించి మహిళా ఉద్యోగుల రక్షణ కోసం అవసరమైన చర్యలను తీసుకుంటుందన్నారు. ప్రధానంగా మహిళలు నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలకు ఏపీ ఎన్జీజిఓ రాష్ట్ర నాయకత్వం సహకరిం చడం అభినందనీయమన్నారు. గత ఏడున్నర దశాబ్దాలుగా ఏపీ ఎన్జీజీవో సంఘం దిగ్విజయంగా నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కార్యక్రమం ప్రారంభంలో జనగణమన గీతాలాపన మధ్య మంత్రి జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభిస్తూ గాలితో నింపిన బెలూన్లను ఎగురవేశారు. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతల ప్రయోజనాలను కాపాడటం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని ప్రభుత్వ ఉద్యోగులందరూ పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ క్రీడా పోటీలలో తొలుత టగ్ ఆఫ్ వార్ పోటీలు జరిగాయి. ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడ పోటీలు జరిగాయి. మరో రెండు రోజులపాటు ఇతర క్రీడాంశాలలో పోటీలు జరగనున్నాయని ఏపీ ఎన్జీజీవో మహిళా ఉద్యోగుల సంఘం చైర్ పర్సన్ వి. నిర్మల కుమారి చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి. మాధవి,ఏఐఎస్ జి ఈ ఎఫ్ మహిళా కమిటీ కన్వీనర్ ఎం. రాజలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి. జానకి, రాష్ట్ర కార్యదర్శి బి. తులసి రత్నం, రాష్ట్ర మహిళా విభాగం నాయకులు లలితాంబ, శాంతిశ్రీ, శివలీల, విజయ శ్రీ, మల్లీశ్వరి, సురేఖ, సరస్వతి తదితరులతోపాటు క్యాపిటల్ సిటీ బ్రాంచ్ అమరావతి మహిళా నాయకులు పాల్గొన్నారు. ఏపీ ఎన్జీజీవో అమరావతి సిటీ అధ్యక్షులు సివీ ప్రసాద్ బృందం నేతృత్వంలో స్టేడియంలో మహిళల క్రీడా పోటీలకు పూర్తిస్థాయి ఏర్పాటు చేశారు.



## క్రీడలపై ఆసక్తి పెరగడం శుభ పరిణామం

(మొదటిపేజీ తరువాయి)



మాట్లాడుతూ ప్రతిరోజు కార్యాలయాలలో ఎంతో ఒత్తిడితో సేవలు అందిస్తున్న మహిళలకు ఇటువంటి కార్యక్రమాలు ఆటవిడుపుగా ఉంటాయన్నారు. ఇటీవల సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మహిళలు వ్యాయామం వైపు మొగ్గు చూపిస్తున్నారన్నారు. ఇటువంటి అలవాట్లు మహిళల చర్యలు మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. జిల్లాలో మహిళా ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు పరిష్కరిస్తున్నామని వివరించారు. ఉద్యోగుల మహిళా ఉద్యోగులు తాము పనిచేస్తున్న కార్యాలయాలలో రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఏ కార్యాలయంలో నైనాసరే మహిళలకు ఎటువంటి సమస్య వచ్చినా...ఏ సమయంలోనైనా సరే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళా ఉద్యోగుల రక్షణ కోసం ఎన్నో కఠినమైన చట్టాలు ఉన్నాయని, జిల్లాలో ఆయా చట్టాలను సంపూర్ణంగా అమలు చేస్తున్నామన్నారు. అనంతరం మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, అంత్యాక్షరి పోటీలను ఆయన ప్రారంభించారు.



## దువ్వాడపై జనసైనికుల ఫిర్యాదు

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఏపీ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పిఠాపురం శాసన సభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో జనసేన నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొదమల గంగాధర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై దువ్వాడ చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలను చూపించాలని కోరారు. లేనిచో కేసునమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గం జనసేన నాయకులు సందు పవన్, కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పేర్ని జగన్, రూరల్ మండలం ఉపాధ్యక్షులు. బట్టు రవికిరణ్, నందివాడ మండలం ఉపాధ్యక్షులు బొల్లవరపు వెంకన్న గారు, రాష్ట్ర మైనార్టీ నాయకులు సయ్యద్ నజీర్ గారు, గుడివాడ పట్టణ వీర మహిళ నాయకురాలు..(30 వార్డ్ ఇంచార్జ్) సీతాల సుభాషిని గుడివాడ పట్టణ నాయకులు..22 వార్డు ఇంచార్జ్) కందికొండ దుర్గ, భాగ్య సుమంత్, సీతాల రామకృష్ణ, దొరబాబు, నాగదేసి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లో ఇబ్బంది పడకుండా చూసుకోండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్ లోకి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం అజిత్ సింగ్ నగర్ వద్ద గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి ఆహార నాణ్యత, అన్న క్యాంటీన్లో ఉన్న వసతుల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వేసవికాలం మొదలవడంతో మధ్యాహ్నం అన్నా క్యాంటీన్లో భోజనం చేసే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు షెడ్డును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్న కాంటీన్ లో ఆహారం సేవించే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఆహార నాణ్యత, ఇచ్చే టోకెన్లు, వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్) పి.సత్య కుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఇది ప్రజా విజయం

### ప్రభుత్వపై ఉన్న సానుకూలతకు దర్పణం పట్టిన పట్టభద్రుల ఎమ్ఎల్‌సి ఎన్నికలు

**అవనిగడ్డ మేజర్‌న్యూస్ :** పట్టభద్రుల ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ప్రజా విజయమని ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న సానుకూలతకు ఈ ఎన్నికలు దర్పణంగా నిలిచాయని సీనియర్ తెలుగుదేశం నేత ఎన్ఆర్ఐ పారిశ్రామిక వేత్త బొబ్బా గోవర్ధన్ అన్నారు. నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం బొబ్బా గోవర్ధన్ విలేఖరులతో మాట్లాడుతూ గడచిన 9 నెలలుగా రాష్ట్రంలోని తెలుగుదేశం,జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల వెల్లువ సాగుతుందని ఇప్పటికే ఆరున్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు సాధించి తెచ్చారని వీటిద్వారా షుమారు నాలుగున్నర లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయని ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జోడెడ్లుగా పరుగులు పెట్టిస్తుందన్నారు. గత వైసిపి పాలనలో నిర్లక్ష్యానికి గురైన రహదారులను అభివృద్ధిచేయటం ద్వారా ప్రభుత్వం ప్రజల మన్నలను పొందిందని ఆరుసంవత్సరాలపాటు డిఎస్‌సి ఆశావాహులతో గత వైసిసి ప్రభుత్వం ఆటలాడుకుంటే చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మెగా డిఎస్‌సి ప్రకటించందన్నారు. అన్ని రంగాల ప్రజల మన్నలను పొంది న కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు కూడా ఈ ఎన్నికల్లో మద్ధతునిచ్చారిని అందుకే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటికి 82 వేల ఓట్లకుపైగా మెజార్టీ సాధించారన్నారు. ఈ ఎన్నికల్లో ఆలపాటి విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషిచేసిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలకు మద్ధతుగా నిలిచిన నిరుద్యోగులకు గోవర్ధన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ చెత్తసేకరణ పై అవగాహన కలిగియుండాలి



**అవనిగడ్డ మేజర్‌న్యూస్ :** గ్రామంలోని గ్రామస్థులందరూ చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని ఈవోపిఆర్‌డి అరుణ కుమారి పిలుపునిచ్చారు. మంగళవారం మండలపరిధిలోని అశ్వరావుపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్ళి చెత్త సేకరణపై అవగాహన కలిగించి ప్రతిరోజూ మీమీ గృహాల వద్దకు పంచాయితీ ఆధ్వర్యంలో చెత్తను సేకరించేందుకు రిక్షా బండి వస్తుందని ఆబండికి తడిచెత్త పొడిచెత్త వేరువేరుగా ఆబండికి అందించాలని అవగాహన కలిగించారు. గ్రామంలో చెత్తచెదారంలేకుండా చేసుకుంటే గ్రామస్తులంతా ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యమని ఆమె అన్నారు. సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెక్రటరి ఉదయ లక్ష్మీ పంచాయితీ, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఎఎన్ఎమ్ అండ్ వివిఆర్ఎస్ఆర్ పాఠశాలకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

### గోదావరి మాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్ లో 9,10 ర్యాంకులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** 2024-25 విద్యా సంవత్సరంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గోదావరి మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్ లో ఎఎఎన్ఎమ్, వివిఆర్ఎస్ఆర్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని ప్రిన్సిపాల్ సాతులూరి లీనా తెలిపారు. 10 వ తరగతికి చెందిన విద్యార్థులు ఎన్.షణ్ముఖ నిఖిల్ 9వ ర్యాంకు, ఎస్.బాలాజీ నాయుడు, వి.తరుణ్ లు 10వ ర్యాంకు సాధించి పాఠశాల ప్రతిష్టను యినుమడింపచేసిన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం, డైరెక్టర్ నారాయణం శ్రీనివాస మూర్తి, ప్రిన్సిపాల్ సాతులూరి లీనా, వైస్ ప్రిన్సిపాల్ జిఎమ్ సత్యబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి ఘనవిజయం



## ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఘనమైన విజయం లభించినది ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మంగళవారం నాడు ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని అధికార కూటమి విజయ ఢంకా మోగిస్తోందన్నారు. కృష్ణా–గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో 'కూటమి' గెలుపు జెండా ఎగుర వేయడం ఖాయమైందన్నారు. కృష్ణా – గుంటూరు స్థానం నుంచి పోటీ చేసిన టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజా అనూహ్య మెజారిటీతో విజయం సాధించారన్నారు. ప్రత్యర్థిపై 82, 319 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొత్తం పోలైన ఓట్లు 2 లక్షల 41 వేలు 544... చెల్లని ఓట్లు 26, 676.. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు 1,45, 057 ఓట్లు రాగా.. ప్రత్యర్థి పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చాయని, 82,319 ఓట్ల మెజారిటీతో ఆలపాటి రాజా విజయం సాధించారన్నారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకం తో ఇంతటి భారీ విజయం రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆలపాటికి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



**పెడన, మేజర్ న్యూస్:** శాసన మండలి ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించిన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను మంగళవారం పట్టణ తెలుగు దేశం పార్టీ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పి.టి.ఎల్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టు శ్యామ్, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ల సమస్యలను కూటమి ప్రభుత్వ హయాంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆలపాటిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇతర ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలంటూ బట్టు శ్యామ్ ఆలపాటి వద్ద పేర్కొన్నారు. అందుకు స్పందించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారన్నారు. సమాజానికి మంచి విద్యా సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులు న్యాయమైన హక్కులు పొందాలని, ప్రభుత్వంతో చర్చించి వీలైన సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పరసా జితేంద్ర, కమ్మగంటి బాబు, రవికుమార్, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఆలపాటి విజయంపై గుడ్లవల్లేరు కూటమి హర్షం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుంటూరు – కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో 82, 319 ఓట్ల భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం పట్ల గుడ్లవల్లేరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొసరాజు బాపయ్య చౌదరి మాట్లాడుతూ మండలంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రచారానికి, పోలింగ్ పర్యవేక్షణకు కృషి చేసి, ఇంతటి ఘన విజయానికి కారకులైన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలకు, మంచి ప్రభుత్వానికి మద్ధతిచ్చి ఓట్లు వేసి గెలిపించిన పట్టభద్రులకు మండల తెలుగుదేశం పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రముఖులు వల్లభనేని వెంకట్రావు, జంగం మోహనరావు, వల్లభనేని వెంకట సుబ్బారావు, చాపరాల బాలాజీ, పొట్లూరి రవి, పోలవరపు వెంకట్రావు, ఈడ్పుగంటి ఉమామహేశ్వర రావు, కొడాలి రామరాజు, మల్లిపెద్ది సుబ్రమణ్యం, దావులూరి సురేంద్ర బాబు, తోట చిన్నారి, పేర్ని జగన్, యెనిగళ్ళ నాగేశ్వర రావు, చాపరాల రాజేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, సూరపనేని పరంధామయ్య, నిమ్మగడ్డ శశికళ, మురాల నరేష్, కంచర్ల ప్రకాష్, దాసరి మల్లి, పెన్నేరు రమేష్, గరికపాటి రాంబాబు, గరికపాటి వెంకటేశ్వర రావు, కళ్యాణపు నవాబు తదితరులు ఆలపాటి విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## కూటమి ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ అమలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి, ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ద్వారా కచ్చితంగా పట్టభద్రులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. మంగళవారం గోపీచంద్ నివాసంలో కూటమి నాయకులు వారిని ఘనంగా సత్కరించారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి పలువురు కూటమి నాయకులు గొర్రెపాటి గోపీచంద్ నివాసం వద్ద స్వీట్స్ పంపిణీ చేసుకుని,హర్షం వ్యక్తం చేసారు. మచిలీపట్నం నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అత్యధికంగా పట్టభద్రుల ఓట్లు జాయిన్ చేసి, ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి ఎంతో కృషిచేసిన గొర్రెపాటి గోపీచంద్‌ను జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు, గడ్డం రాజు, జనసేన పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి, జన్ను నాగరాజు, బీజేపీ కృష్ణాజిల్లా నాయకులు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, హరికృష్ణ, సుబ్బారావు, దాసరి శంకరరావు, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు, బుల్లెట్ ధర్మారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, పి. వి. ఫణి కుమార్, గంజాల రవికుమార్, కొనకళ్ళ భాను ప్రసాద్ గోపీచంద్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మీడియాతో మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విద్యావంతులకు అండగా ఉంటారన్నారు.జనసేన మచిలీపట్నం నగర అధ్యక్షుడు, గడ్డం రాజు, బీజేపీ జిల్లా నాయకుడు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తిలు మాట్లాడుతూ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరిల సారథ్యంలో మచిలీపట్నం నియోజకవర్గంలో గొర్రె పాటి గోపీచంద్ పట్టభద్రుల ఎన్నికలకు,వారి నివాసంలోనే పట్టభద్రుల ఓట్లను దగ్గరుండి చేర్పించడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించారని, రాబోయే రోజుల్లో కూటమి నాయకత్వం ఐక్యతతో కలిసికట్టుగా పని చేస్తుందన్నారు.

## పట్టభద్రులంతా సమిష్టిగా కూటమి ఎమ్మెల్సీని గెలిపించారు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పట్టభద్రులంతా సమిష్టిగా కూటమి ఎమ్మెల్సీ ఆలపాటిని అఖండ విజయంతో గెలిపించారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ శుభాభినందనలు తెలిపారు. గోపు సత్యనారాయణ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పట్టభద్రులంతా సమిష్టిగా అపూర్వ విజయాన్ని అందించారని ఆలపాటిని అభినందించారు. ఈ ఎన్నికలో పట్టభ ద్రులు, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం కూటమి ప్రభుత్వానికి అపూర్వ విజయాన్ని అందించడం ఆనందదాయకంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు,పట్టభద్రుల ఆకాంక్షలకు అనుగుణంగానే సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి,ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఆలపాటి రాజా అఖండ విజయం సాధించేలా కష్టపడి పనిచేసిన టీడీపీ – జనసేన – బీజేపీ పార్టీ శ్రేణులను ఆయన అభినందించారు.

### జిల్లా వ్యాప్తంగా చలసాని ఆంజనేయులు

## రూ.100కోట్ల అవినీతికి పాల్పడ్డారు

### న్యాయవాది తగరం కిరణ్ బాబు



**విజయవాడ మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గం టీడీపీ క్రియాశీలక కార్యకర్త, న్యాయవాది తగరం కిరణ్ బాబు విజయవాడలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తానూ టీడీపీ నాయకుడిని, కార్యకర్తను అని చెప్పుకునే చలసాని ఆంజనేయులు, ఇప్పటి వరకు వంద విజయ డైరీ ఔట్లెట్‌లలో 94 ఔట్లెట్లు వైసీపీ నాయ కులు కార్యకర్తలకు ఇచ్చారన్నారు. టీడీపీ ఆఫీస్ పై దాడి చేసిన కేసులో నిందితుడుగా ఉన్న రామాంజనేయులు అనే వ్యక్తికి పశ్చిమ గోదావరి జిల్లా కాంట్రాక్టు మొత్తం కట్టబెట్టారని చెప్పారు. వల్లభనేని వంశి అనుచరుడైన శేషుకు నిడమానూరు వద్ద ఔట్లెట్ కేటాయించారని అన్నారు. జగ్గయ్యపేటలో ఒకప్పటి వైసీపీ నేత అల్లుడుకి పాల చిల్లింగ్ కేంద్రాన్ని ఎంతకు కేటాయించారో చెప్పాలన్నారు. వీరవల్లిలో కట్టిన ప్లాంట్‌లో స్థలం కొనుగోలు నుంచి నిర్మాణం వరకు అనేక అక్రమాలకు పాల్పడిన ఘనాపాటి అని ఆరోపించారు. వంద కోట్ల రూపాయల వరకు అవినీతికి పాల్పడ్డారని అన్నారు. టీడీపీ పార్టీ కార్యకర్తలకు ఔట్లెట్లు ఇవ్వలేదు, పార్టీ కార్యక్రామలలో పాల్గొనలేదని, ఆయనకు విజయ డైరీ ఛైర్మెన్‌గా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు.

## ఎంపీ కేశినేనిని కలిసిన మున్సిపల్ ఛైర్ పర్సన్





**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్ :** విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)ని నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సోమవారం ఎన్టీఆర్ భవన్ విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో నందిగామ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు, రానున్న కాలంలో వేసవి ఎద్దడి తట్టుకునే విధంగా మంచినీటి ప్రణాళికలపై తగిన నిధులను తక్షణమే మంజూరు చేయవలసిందిగా కోరారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ విప్ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య సూచనలతో సమగ్ర నివేదికతో కొద్ది రోజుల్లోనే కలిసి త్వరితగతిన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాధ్ (చిన్ని)ని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ స్థానిక ఎమ్మెల్యే సౌమ్య, సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండవ శ్రీనివాస రావు, సజ్జా అజయ్, కొల్లూరు వెంకటేశ్వర రావు, భుజంగ రావు, చిరుమామిళ్ళ కృష్ణ, హరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999